ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 09.10.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి  నరేంద్రమోదీ న్యూఢిల్లీలో ఈరోజు జరిగే మహిళా, శిశు అభివృద్ధి శాఖ సదస్సు ముగింపు వేడుకల్లో పాల్గొంటారు.

2. అమెరికా, జర్మనీ, నార్వే దేశాల నుంచి 40కి పైగా నౌకల నిర్మాణానికి కొచ్చిన్ షిప్‌యార్డ్ కు ఆర్డర్లు వచ్చాయని కేంద్ర మంత్రి సోనోవాల్ తెలిపారు.

3. న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగే 3వ అంతర్జాతీయ భారత్ 6జీ సదస్సును కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా నిన్న  ప్రారంభించారు.

4. భారత్-వెస్టిండీస్ జట్ల మధ్య రెండో టీ20 మ్యాచ్ ఈరోజు రాంచీలో జరుగుతుంది.

**PM - WCD SUMMIT**

న్యూఢిల్లీలో ఈరోజు  జరిగే మహిళా, శిశు అభివృద్ధి శాఖ సదస్సు ముగింపు వేడుకల్లో ప్రధానమంత్రి  నరేంద్ర మోదీ పాల్గొంటారు. నిన్న ప్రారంభమైన ఈ రెండు రోజుల సదస్సులో అన్ని రాష్ట్రాల నుంచి మహిళా, శిశు అభివృద్ధి రంగానికి చెందిన రాజకీయ నాయకులు, అధికారులు పాల్గొంటున్నారు. సహకార సమాఖ్య విధానాన్ని బలోపేతం చేయడానికి, జాతీయ ప్రాధాన్యతలపై సమిష్టి బాధ్యతను పెంపొందించడంతో సహా, పోషకాహారం, ప్రాథమిక విద్య, బాలల రక్షణ, మహిళల భద్రత సాధికారత అనే నాలుగు ప్రధాన అంశాలపై ఈ సదస్సు దృష్టి పెట్టింది. ఈ సదస్సు రంగాల వారీ ప్రాధాన్యతలపై చర్చించడానికి, ఉత్తమ విధానాలను పంచుకోవడానికి, అమలులో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల

భాగస్వాములను ఒకచోట చేర్చడంతో పాటు మెరుగైన పాలన, సేవా అందించే ప్రక్రియను వేగవంతం చేయడానికి ఇది దోహదపడుతుందని ఆ శాఖ పేర్కొంది.

NSD

**PM-GST COUNCIL MEET**

జీఎస్‌టీ కౌన్సిల్ ఆమోదించిన కొత్త విడత జీఎస్‌టీ సంస్కరణలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాగతించారు., నేర విముక్తి , సరళమైన విధానాలపై కౌన్సిల్ సిఫార్సులు ఎంతో సానుకూల ప్రభావాన్ని చూపుతాయని సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. వేగవంతమైన నిర్ణయాలు, తక్కువ సమ్మతి ఖర్చులు, ఆటోమేటెడ్ వాపసులు, నమ్మకం ఆధారిత పాలనపై ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలిపారు. జీఎస్‌టీని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా, స్నేహపూర్వకంగా మార్చడానికి ప్రభుత్వం నిరంతరం చేస్తున్న ప్రయత్నాలకు ఈ సంస్కరణలు అనుగుణంగా ఉన్నాయని మోదీ వెల్లడించారు.

NSD

**PREZ-AIR FORCE**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న న్యూఢిల్లీలో భారత వాయుసేన 94వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ఎయిర్ వారియర్స్, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. భారతీయ వాయుసేనలో మిగ్-21 విమాన సేవల ముగింపును పురస్కరించి ఒక స్మారక పోస్టల్ స్టాంపును రాష్ట్రపతి ముర్ము విడుదల చేశారు.

NSD

**GST COUNCIL MEETING**

వస్తు, సేవల పన్ను (GST) నిబంధనలలో పన్ను అధికారులకు ఉన్న అరెస్టు చేసే అధికారాలను ఉపసంహరిస్తూ జీఎస్‌టి కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. అలాగే ప్రాసిక్యూషన్ పరిమితిని 1 కోటి రూపాయల నుంచి 5 కోట్ల రూపాయలకు పెంచింది. జరిమానా, జైలు శిక్ష లేదా రెండూ విధించే అంశాన్ని ప్రతి కేసులోనూ న్యాయస్థానాల నిర్ణయానికే వదిలిపెట్టింది. పన్ను చెల్లింపులో ఆలస్యం చేసినా, పొరపాట్లు దొర్లినా లేదా చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నా పన్ను చెల్లింపుదారులు రికవరీ, వడ్డీ, దామాషా ప్రకారం జరిమానా ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలియచేసింది. నిన్న

న్యూఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశం అనంతరం విలేకరులతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... వస్తు సేవల పన్ను రేట్లలో ఎటువంటి మార్పులు చేయలేదని, ప్రస్తుత పన్ను నిర్మాణం స్థిరంగానే ఉంటుందని స్పష్టం చేశారు.

BYTE: NIRMALA SITHARAMAN

NSD

**SONOWAL-SHIP ORDERS**

అమెరికా, జర్మనీ, నార్వే దేశాల నుంచి 40కి పైగా నౌకల నిర్మాణానికి కొచ్చిన్ షిప్‌యార్డ్కు ఆర్డర్లు వచ్చాయని కేంద్ర మంత్రి సోనోవాల్ తెలిపారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... దేశంలో నౌకా నిర్మాణానికి అనుకూల వాతావరణాన్ని తమ మంత్రిత్వ శాఖ సృష్టిస్తోందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ షిప్‌బిల్డర్లు అపారమైన విశ్వసనీయతను సంపాదిస్తున్నారనేదుకు ఇతర దేశాల నుండి వస్తున్న ఇలాంటి ఆర్డర్లు నిదర్శనమని సోనోవాల్ పేర్కొన్నారు.

NSD

**SCINDIA-BHARAT 6G SYMPOSIUM**

న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగే 3వ అంతర్జాతీయ భారత్ 6జీ సదస్సును కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా నిన్న  ప్రారంభించారు. ఈ సదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా గ్లోబల్ టెక్నాలజీ కూటములు, టెలికాం ఆపరేటర్లు, పరిశ్రమల అధిపతులు, విద్యావేత్తలు, పరిశోధనా సంస్థలు హాజరయ్యాయి. కమ్యూనికేషన్ సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో సహకారాన్ని పెంపొందించడం, భారత్ 6జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ప్రారంభోత్సవ వేడుకలో, ప్రముఖ గ్లోబల్, ఇండస్ట్రీ వర్గాలతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు భారత్ 6జీ అలయన్స్ ఐదు అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది. పరిశోధన, ఆవిష్కరణ, ప్రమాణాల అభివృద్ధి, టెక్నాలజీ అమలు, తదుపరి నెట్‌వర్క్ ల రంగాలలో అంతర్జాతీయ సహకారానికి భారత  కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సదస్సులో వివిధ అంశాలపై చర్చలు జరగనున్నాయి. గ్లోబల్ 6జీ విజన్, స్టాండర్డ్స్, ట్రయల్స్, ఏఐ-నేటివ్, సస్టైనబుల్ నెట్‌వర్క్ లు, స్పెక్ట్రమ్, అంతర్జాతీయ సహకారం వంటి అంశాలు వీటిలో ఉన్నాయి.

NSD

**SHIVRAJ-NEW FACILITIES**

రాంచీలోని ఘుర్‌ఖటంగాలోని ఐసీఏఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ బయోటెక్నాలజీలో పలు నూతన సౌకర్యాలను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభించారు. అడ్మిన్-కమ్-స్కూల్ భవనం, బిర్సా ముండా బహుళ ప్రయోజన హాల్, జైపాల్ సింగ్ ముండా స్పోర్ట్స్ కాంప్లెక్స్, నెక్స్ట్ జెన్ బ్రీడింగ్ సౌకర్యం వీటిలో ఉన్నాయి. అలాగే 119 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జార్ఖండ్‌లో శాస్త్రీయ వ్యవసాయం, మెరుగైన విత్తనాలు, సమగ్ర వ్యవసాయం, ఆధునిక సాంకేతికతల ప్రాముఖ్యతను మంత్రి చెప్పారు. సంప్రదాయ విజ్ఞానంతో పాటు, ప్రస్తుత వ్యవసాయ సవాళ్లను ఎదుర్కొనేందుకు శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని కోరారు. పరిశోధన సంస్థల నుండి సరైన సాంకేతికతను రైతుల పొలాలకు చేరవేయాలని సూచించారు. కూరగాయలు, తృణధాన్యాలు, పశుపోషణతో కూడిన సమీకృత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని మంత్రి తెలిపారు. నిన్న ప్రీ-రబీ కిసాన్ గోష్ఠి కార్యక్రమంలో రాంచీ, ఖుంటి ప్రాంతాలకు చెందిన సుమారు 1,500 మంది రైతులు పాల్గొన్నారు.

NSD

**ANNPURNA DEVI-SUMMIT**

కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి అధ్యక్షతన రెండు రోజుల పాటు జరిగే మహిళా, శిశు అభివృద్ధి శాఖా శిఖరాగ్ర సమావేసం న్యూఢిల్లీలో నిన్న ప్రారంభమైంది. ఈ సదస్సు కేంద్ర-రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని మరింత బలపరుస్తుందని, మహిళా సాధికారత, పిల్లల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమాల అమలును నిర్ధారిస్తుందని మంత్రి తెలిపారు. మహిళా సాధికారత, శిశు అభివృద్ధి, పోషకాహారం, భద్రత, సంక్షేమంపై ప్రధాన చర్చలు ఉంటాయని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల మహిళా, శిశు అభివృద్ధి మంత్రులతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు ఈ సదస్సులో పాల్గొంటున్నారని అన్నపూర్ణ దేవి వెల్లడించారు.

NSD

**GOVT-CANCER DRUGS**

షెడ్యూల్ చేయని క్యాన్సర్ మందుల లాభాల మార్జిన్‌ను గరిష్ట రిటైల్ ధరలో 30 శాతానికి పరిమితం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ చర్య ద్వారా మందుల ధరలు 70 శాతం వరకు తగ్గుతాయని, దీనివల్ల క్యాన్సర్ రోగులకు ఏటా రెండు వేల 5 వందల కోట్ల రూపాయలు ఆదా అవుతాయని రసాయనాలు , ఎరువుల మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. షెడ్యూల్ జాబితాలోని అత్యవసర క్యాన్సర్ మందులపై ఇప్పటికే ప్రభుత్వ నియంత్రణ ధరలు ఉండగా, ఈ కొత్త నిర్ణయం ద్వారా షెడ్యూల్ చేయని మందులకు ధరల రక్షణ లభిస్తుంది. ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ ఆధ్వర్యంలోని నిపుణుల కమిటీ జాబితాను ఖరారు చేసిన తర్వాత, నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ అధికారిక నోటిఫికేషన్‌ను జారీ చేస్తుందని , దేశంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, ఈ కొత్త ధరల నియంత్రణ రోగులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని, లాభాలను ఆర్జించే వ్యాపార ధోరణులను అడ్డుకుంటుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ నిర్ణయం ద్వారా క్యాన్సర్ రోగులకు అందుబాటు ధరలలో మందులు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం వెల్లడించింది.

NSD

**CHHATTISGARH-CRPF**

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసే ఆపరేషన్ సమయంలో నలుగురు CRPF సిబ్బంది గాయపడ్డారు. భేజ్జీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎలార్మడుగు క్యాంపు సమీపంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. జగదల్‌పూర్ నుంచి వచ్చిన మ్యూనిషన్ టెక్నీషియన్ బృందం, సీఆర్పీఎఫ్ సిబ్బంది పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేసే ప్రక్రియలో భాగంగా, సమీపంలో పేల్చిన ఒక పేలుడు పదార్థం తూట తాలూకు శకలం తగలడంతో నలుగురు సిబ్బంది గాయపడ్డారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. నలుగురు సిబ్బందికి ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, మెరుగైన

చికిత్స కోసం కొంటాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు; ప్రస్తుతం అక్కడ వారికి చికిత్స అందుతోంది.

NSD

**NANA PATEKAR - LAST RITES**

ప్రముఖ నటుడు నానా పటేకర్ భౌతికకాయానికి పూణే సమీపంలోని దోంజేలో ఉన్న ఆయన ఫామ్‌హౌస్ నానాచి వాడిలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అభిమానుల సమక్షంలో రాత్రి 11:30 గంటలకు ఆయన కుమారుడు మల్హార్ పటేకర్ అంత్యక్రియలు జరిపారు. అంత్యక్రియలకు ముందు నటుడికి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. నానా పటేకర్ పార్థివదేహం పూణే విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ శిండే, సునేత్ర పవార్ ఘన నివాళులర్పించారు. నానా పటేకర్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. హిందీ, మరాఠీ చిత్రసీమకు ఆయన చేసిన సేవలు, చిరస్మరణీయ పాత్రలు తరాలుగా గుర్తుండిపోతాయని పేర్కొన్నారు.

NSD

**INDIA - RIYADH**

సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఉన్న అభా అంతర్జాతీయ విమానాశ్రయం, కింగ్ ఖలేద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై గత కొన్ని రోజులుగా జరుగుతున్న దాడిని భారతదేశం తీవ్రంగా ఖండించింది. ఈ దాడులలో సామాన్యులు  మరణించడం, గాయపడటం పట్ల విచారం వ్యక్తం చేసింది.

NSD

**IMD-WEATHER**

కేరళ, మాహె, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, ఉత్తరాఖండ్‌లలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, లక్షద్వీప్, సిక్కింలలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులు వుండే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది.

NSD

**CRICKET-IND VS WI**

ఐదు మ్యాచ్‌ల టీ20 క్రికెట్ సిరీస్‌లో భాగంగా భారత్-వెస్టిండీస్ జట్ల మధ్య ఈరోజు రాంచీలో రెండో టీ20 మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. తొలి మ్యాచ్‌లో విజయం సాధించిన భారత్ ప్రస్తుతం 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

NSD

**SHUKLA MP-I 09.10.2026**

**PM - WCD SUMMIT**

Prime Minister Narendra Modi will participate in the valedictory session of Departmental Summit on Women and Child Development in New Delhi today. The two-day Departmental Summit, which began yesterday, is witnessing participation of political leadership and officials dealing with the women and child development sector from all States. It is the second in the series of Departmental Summits envisioned by the Prime Minister to strengthen cooperative federalism, foster collective ownership of national priorities, and accelerate outcomes through closer Centre-State collaboration. The summit is focusing on four key themes including Nutrition, early education, child protection, women’s safety and empowerment. The Departmental Summit model is bringing together stakeholders from the Union and State Governments to deliberate on sectoral priorities, share good practices, address implementation challenges, and agree on time-bound actions for improved governance and service delivery.

**CB/PRIYA/0405**

**BAIG NP-I 08.10.2026**

**PREZ-AIR FORCE**

President Droupadi Murmu today attended the 94th anniversary celebrations of the Indian Air Force in New Delhi. On the occasion, the President interacted with Air Warriors, veterans and their family members. President Murmu also released a commemorative postage stamp marking the culmination of MiG-21 operations in the Indian Air Force.

**RISHU/2121 HRS**

**BAIG::SUSHMA NP-I 08-10-2026**

**CHHATTISGARH-CRPF**

In Chhattisgarh, four CRPF personnel were injured today during explosive disposal operations in Sukma district. The incident took place near

the Elarmadgu camp in the Bhejji police station area. An Ammunition Technician Team from Jagdalpur and CRPF personnel were engaged in safely disposing of unserviceable explosives. During the process, a fragment of an explosive, detonated nearby, injured four personnel. Two sustained serious injuries, and two others suffered minor injuries. All four received first aid and were subsequently transferred to the government hospital in Konta, where they are undergoing treatment.

**<><>Vikalp Shukla/CHHATTISGARH/MAIL/2218 HRS**

**BAIG:SUSHMA NP-I 08.10.2026**

**ANNPURNA DEVI-SUMMIT**

Union Women and Child Development Minister Annpurna Devi today chaired the Departmental Summit on Women and Child Development in New Delhi. In a social media post, the Minister stated that the two-day summit will further strengthen Centre-State coordination and ensure the effective implementation of initiatives aimed at empowering women and fostering children's holistic development. She added that key discussions will focus on women's empowerment, child development, nutrition, safety, and welfare. Ms. Devi also highlighted that the summit brings together Ministers of Women and Child Development from various states, alongside senior officials from both Central and State Governments.

**RAJNEESH/PRIYA/2222 HRS**

**BAIG: SUSHMA NP-I 08.10.2026**

**SCINDIA-BHARAT 6G SYMPOSIUM**

Union Minister of Communications Jyotiraditya Scindia today inaugurated the 3rd International Bharat 6G Symposium in New Delhi. The Symposium brings together policymakers, global technology alliances, telecom operators, industry leaders, academia, research institutions, and other stakeholders from around the world. Its goal is to foster collaboration in developing next-generation communication technologies and to advance India's 6G ambitions.

During the inaugural ceremony, the Bharat 6G Alliance exchanged five Memorandums of Understanding (MoUs) designed to strengthen its engagement with leading global and industry stakeholders. These agreements also underscore India's commitment to international cooperation

across research, innovation, standards development, technology deployment, and next-generation networks.

The 3rd International Bharat 6G Symposium, taking place from yesterday to tomorrow, will feature discussions on a range of topics. These include global 6G vision, standards and technology leadership, trials and testbeds, AI-native and sustainable networks, spectrum, industry applications, and international cooperation.

**PRIYA/2141 HRS**

**SHUKLA MP-I 09.10.2026**

**NANA PATEKAR - LAST RITES**

Veteran actor Nana Patekar was cremated with full state honours at his farmhouse 'Nanachi Wadi' in Donje near Pune in Maharashtra. His son Malhar Patekar performed the last rites at around 11:30 PM in the presence of family members, relatives, friends, and admirers. A ceremonial guard of honour was accorded to the veteran actor before the cremation.

After Nana Patekar's mortal remains arrived at Pune airport, Chief Minister Devendra Fadnavis, Deputy Chief Ministers Eknath Shinde and Sunetra Pawar paid their last respects. The mortal remains were then taken to Donje, where Union Ministers Ramdas Athawale and Murlidhar Mohol, among others, paid their tributes. Several personalities from the film industry, including actors Pravin Tarde and Makarand Anaspure, as well as Nana Patekar's friends and colleagues, were present at Donje.

Prime Minister Narendra Modi expressed grief over his demise, stating that Nana Patekar's distinctive contributions to Hindi and Marathi cinema and his memorable roles would be remembered for generations.

With the passing of Nana Patekar, the film industry and the social sector have lost a sensitive and committed personality. His powerful performances, distinctive voice, and contribution to society will continue to be remembered.

**CB/Madhav Jaybhaye/Pune/0359**

**SHUKLA MP-I 09.10.2026**

**GOVT-CANCER DRUGS**

Government has approved a cap on the margins charged for the supply and sale of non-scheduled anti-cancer drugs, limiting them to 30 percent of the Maximum Retail Price (MRP). The Ministry of Chemicals and Fertilizers

expects this measure to reduce medicine prices by up to 70 percent, helping cancer patients save two thousand 5 hundred crore annually. While essential cancer medicines on the scheduled list are already subject to strict government-set ceiling prices, this new decision extends price protection to non-scheduled cancer medicines by limiting their margins. Once an expert committee under the Directorate General of Health Services finalises the list of medicines to be covered, the National Pharmaceutical Pricing Authority (NPPA) will issue the official notification.

Cancer incidence is rising in India, affecting about 60 people per lakh population. Treatment places a heavy financial burden on patients and their families, who often pay substantial amounts from their own pockets. The Ministry stated that the new cap will curb excessive profiteering, address unfair pricing practices in the market, and ensure fairer prices for patients.

In February 2019, following government direction, the NPPA capped trade margins on 42 selected non-scheduled anti-cancer drugs. This action resulted in a reduction of up to 91 percent in their Maximum Retail Prices, MRPs. To ensure the continued availability of these life-saving medicines, manufacturers of non-scheduled anti-cancer drugs are required to maintain their current production levels.

CB/**RISHU/PRIYA/0411**

**SHUKLA MP-I 09.10.2026**

**SHIVRAJ-NEW FACILITIES**

Union Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan inaugurated various new facilities at the ICAR-Indian Institute of Agricultural Biotechnology (ICAR-IIAB) in Garhkhatanga, Ranchi. These included the Admin-cum-School Building, Birsa Munda Multipurpose Hall, Jaipal Singh Munda Sports Complex, and NEXTGEN Breeding Facility. He also laid the foundation for a new Guest House facility at ICAR-IIAB, a project worth one hundred and nineteen crore rupees.

In his address, Mr Chouhan highlighted the importance of scientific agriculture, improved seeds, integrated farming, balanced nutrient management, and location-specific agricultural technologies for Jharkhand. He also lauded the institute's efforts in taking research and technologies to farmers and called for sustained farmer awareness and field-level extension.

Mr Chouhan also highlighted the rich natural and traditional heritage of Jharkhand and described ICAR-IIAB as an important confluence of agricultural research, innovation, and self-reliance. He emphasized that while

traditional knowledge remains valuable, contemporary agricultural challenges require farmers to increasingly adopt scientific and technology-driven farming practices suited to local resources and agro-climatic conditions. Mr Chouhan stressed the importance of ensuring the timely availability of improved seeds and the transfer of appropriate agricultural technologies from research institutions to farmers' fields.

The Union Minister emphasized the importance of integrated farming-including vegetables, cereals, and livestock-and the proper use of balanced fertilizers. He also called for the effective implementation of farmer welfare schemes and to ensure their benefits reach every village.

The ICAR-IIAB organised a Pre-Rabi Kisan Goshti-cum-Agricultural Input Distribution Programme under the Scheduled Caste Sub-Plan (SCSP) and Tribal Sub-Plan (TSP) yesterday. The programme brought together around e thousand five hundred farmers from Ranchi, Khunti, Gumla and Ramgarh districts to facilitate direct interaction between farmers, scientists and policymakers and to promote the adoption of scientific and sustainable agricultural practices.

**CB/BHANU/0425**

**SHUKLA MP-I 09.10.2026**

**PM-GST COUNCIL MEET**

Prime Minister Narendra Modi has welcomed the new round of GST reforms approved by the GST Council yesterday. In a social media post, the Prime Minister said that the Council’s recommendations on removal of arrest provisions, greater decriminalisation and simpler procedures will have a very positive impact. Mr Modi said that the focus is on faster decisions, lower compliance costs, automated refunds and trust-based administration. He added, these reforms are in line with constant efforts of the Government to make GST more efficient, transparent and citizen-friendly.

**CB/RISHU/SAKLEN/0516**

**SANJIO EP-1 08.10.2026**

**SONOWAL-SHIP ORDERS**

Ports, Shipping and Waterways Minister Sarbananda Sonowal today said that the Cochin Shipyard limited has received orders to build over 40 ships from the multiple countries including US, Germany, and Norway. Addressing a Press Conference in New Delhi, Mr Sonowal said that his ministry is creating a comfortable ecosystem for shipbuilding in the country. He also highlighted that the Indian Shipbuilders are earning credibility across

the globe in shipbuilding. Mr Sonowal added that such orders reflect growing confidence of the nations.

**BYTE-SARBANANDA SONOWAL (Listen at 18:45)**

**<<<>>> SAKLEN/2031**

**SHUKLA MP-I 09.10.2026**

**INDIA - RIYADH**

India has condemned the attacks over the past few days targeting Abha International Airport and King Khalid International Airport in Riyadh, which have resulted in civilian deaths and injuries. In a statement, Ministry of External Affairs said that the targeting of civilian infrastructure is completely unacceptable. The Ministry said, India expresses its deepest condolences to the families of those who have lost their loved ones. India also expresses solidarity and stands with the people and government of the Kingdom of Saudi Arabia.

**CB/DIPENDRA/0511**

**SANJIO EP-I 08.10.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall at isolated places over Kerala, Mahe, South Interior Karnataka, Tamil Nadu, Puducherry, Karaikal and Uttarakhand tomorrow. The weather agency has predicted thunderstorm accompanied with lightning and gusty winds over Bihar, Kerala, Mahe, Lakshadweep, Tamil Nadu Puducherry, Karaikal and Uttarakhand tomorrow. Similar weather conditions are expected over Andhra Pradesh, East Madhya Pradesh, Jharkhand, Odisha, West Bengal and Sikkim during the same period.

**<<<>>> SAKLEN/1943**

**SHUKLA MP-II 09.10.2026**

**CRICKET-IND VS WI**

In cricket, India will take on West Indies in the second of the five-match T20 International series in Ranchi today. The match will begin at 7 PM Indian Time. India lead the series 1-nil after winning the opening match, with skipper Shreyas Iyer’s century powering the hosts to victory.

**CB/BAIG/NET/0431**